# 'శక్తి' మాజీ కార్యదర్శిపై మానభంగం కేసు

రంపచోడవరం, జూన్ 15(న్యూస్‌టుడే): అరవై సంవత్సరాల గిరిజన మహిళను ఇరవై అయిదేళ్ళ యువకుడు మానభంగం చేసిన సంఘటన ఏజెన్సీలో ఎంతో సంచలనం కలిగించింది. స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థ "శక్తి" కార్యదర్శి దొక్కులూరి కన్నయ్య మొన్న ఉదయం పొలంపనికోసం వచ్చిన తనను మానభంగంచేశాడని ఆమె పోలీసుల కిచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈమె సీతపల్లి గ్రామానికి చెందిందని, ఈమెకుకొడుకు కూడా ఉన్నాడని పోలీసులు చెప్పారు. నిందితుడు కన్నయ్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మానభంగానికి గురయిన ఈమెను వైద్య పరీక్షలకోసం రాజమండ్రి ప్రభుత్వ ఆస్పత్రికి పంపారు. జిల్లా గిరిజన ప్రాంతపు అదనపు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ప్రభాకరరావు ఆధ్వర్యంలో స్థానిక సి.ఐ. శ్రీ బి.ఎల్. నారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా నిందితుడు "శక్తి" సంస్థ కార్యదర్శి పదవికి నిన్ననే రాజీనామాచేసినట్లుతెల్సింది. విచిత్రమేమిటంటే ఇటీవల జరిగిన కొన్ని మానభంగం కేసుల్ని 'శక్తి' సంస్థే వెలుగులోకి తెచ్చింది.